## అధ్యాయము 32

# యాకోబు మరియు ఏశావు మరల కలుసుకొనుట (భాగము 1)

లాబాను మరియు యాకోబు నిబంధన చేసికొన్న తరువాత, లాబాను మరియు అతని సమూహము హారానుకు వెనుదిరిగిరి, యాకోబు మరియు అతని కుటుంబము కనాను దేశమున తన ఇంటికి తిరిగి ప్రయాణమును కొనసాగించిరి. రెండు సమూహాలు శాంతి సమాధానాలతో విడిపోయారు; కానీ వెంటనే యాకోబు ఎవరి కోపము నుండి అయితే కొన్ని సంవత్సరాల క్రితం పారిపోయెనో ఆ తన అన్నయైన ఏశావును ఎదుర్కోవాలి.

## తన యింటికి వెళ్లే మార్గములో యాకోబు దేవదూతలను ఎదుర్కొనుట (32:1, 2)

**[1]యాకోబు తన త్రోవను వెళ్లుచుండగా దేవదూతలు అతనిని ఎదుర్కొనిరి. [2]యాకోబు వారిని చూచి-ఇది దేవుని సేన అని చెప్పి ఆ చోటికి మహనయీము అను పేరు పెట్టెను.**

**వచనము 1.** యొర్దాను నదికి తూర్పుననున్న పర్వత ప్రదేశమైన గిలాదుకు దక్షిణముగా యాకోబు ప్రయాణం చేస్తుండగా **దేవదూతలు అతనిని ఎదుర్కొనిరి.** ఇరవై సంవత్సారాల క్రిందట, ఏశావు ఉగ్రత నుండి యాకోబు తప్పించుకొనుచుండగా, బేతేలు వద్ద "దేవదూతలను" స్వప్నమందు చూచెను; వారు ఆకాశమునకు మెట్లదారిపై ఎక్కుచు దిగుచునుండిరి (28:12). అందుచేత, దేవదూతల ప్రత్యక్షత యాకోబు హారనుకు వెళ్లుటకు మార్గమును ఏర్పరచాయి.

**వచనము 2.** దూతలను చూచినప్పుడు, **యాకోబు** ఈ విధముగా చెప్పెను, **ఇది దేవుని సేన.**[1] వారి ప్రత్యక్షత పితరుడు ఆ ప్రదేశమునకు **మహనయీము** అని పేరు పెట్టుటకు తోడ్పడినది, కానీ దాని యొక్క ఖచ్చితమైన స్థానము తెలియదు.[2] ఆ పేరు యొక్క పాముఖ్యత ఏమిటి? "మహనయీము" రూపంలో ద్వంద్వంగా

ఉన్నది మరియు "రెండు శిబిరాలు" అని అర్థం. "శిబిరము"కు (מַחֲנֶה, *mach^a neh*) ఏకవచనము తరచూ సైన్య భావములో ఉపయోగించబడేది (నిర్గమకాండము 14:24; న్యాయాధిపతులు 7:9-11; 1 దిన. 12:22), ఇక్కడ ఆలోచన ఈ విధంగానే ఉండవచ్చు. దేవుని పరలోక సైన్యమైన దేవదూతల ప్రత్యక్షత (ఒక శిబిరం) పితరుడు మరియు తనతోనున్నవారు కనాను వెళ్లుచుండగా వారి రక్షణ కొరకు సాక్షమును ఇచ్చినవి.[3] వాస్తవానికి, త్వరలో తన సోదరునితో మరియు అతని సమూహముతో సంభావ్య యుద్ధమునకు ఏశావు నాలుగువందలుమందితో (32:6), వెళ్లుటకు సిద్ధంగా ఉన్నాడని దేవునికి తెలుసు. యాకోబు సైన్యం దేవదూతల సైన్యం రక్షణ క్రింద ఉండాలని స్వప్నము చూపించింది. చాలా సంవత్సరాల తరువాత అతను మరియు ఏశావు కలుసుకొనబోతున్న సమయంలో ఎదుర్కొనదగిన ప్రమాదకరమైన ఘర్షణ సందర్భంలో ఈ జ్ఞానం పితరుని ప్రోత్సహించింది.

## ఏశావును ఎదుర్కొనుటకు యాకోబు యొక్క సిద్ధపాటు

## (32:3-8)

### యాకోబు దూతలు (32:3-5)

**[3-4]యాకోబు ఎదోము దేశమున, అనగా శేయీరు దేశముననున్న తన సహోదరుడైన ఏశావునొద్దకు దూతలను తనకు ముందుగా పంపి–మీరు నా ప్రభువైన ఏశావుతో–ఇంతవరకు నేను లాబానునొద్ద నివసించి యుంటిని; [5]నాకు పశువులు గాడిదలు మందలు దాసదాసీజనమును కలరు; నీ కటాక్షము నాయందు కలుగునట్లుగా నా ప్రభువునకిది తెలియజేయనంపితినని నీ సేవకుడైన యాకోబు అనెనని చెప్పుడని వారి కాజ్ఞాపించెను.**

**వచనము 3–5. యాకోబు** భయపడిన అనేక సంవత్సరములు ముగింపుకు వచ్చాయి: **తన సహోదరునితో** ఘర్షణ. అతను నక్కినక్కి రహస్యంగా యింటికి తిరిగి వచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు **ఏశావు** అనుకోకూడదని, అతడు తనకు ముందుగా, **శేయీరు దేశమునకు,** మరింత సంఘటిత భౌగోళిక నామమైన **ఎదోముకు దూతలను పంపెను.** యాకోబు యొక్క గత మోసం మరియు కుయుక్తి ఏశావు కోపమునకు భయపడుటకు మంచి కారణమయ్యింది. ద్వితీయోపదేశకాండము 2:12లో ఇవ్వబడిన మరింత సమాచారము తన సహోదరుడు అతనిని ఏవిధముగా చేర్చుకుంటాడోనన్న పితరుని యొక్క ఆందోళనకు అదనపు కారణములను తెలియపరుస్తుంది: ఏశావు కుమారులు శేయీరును స్వాధీనపరచుకొనే వరకు హోరీయులు దానిలో నివసించిరి. ఈ ప్రక్రియ

ఎప్పుడు ప్రారంభమైనదో లేదా ముగించబడిందో వాక్యములో సూచించబడలేదు; అయితే, ఒకవేళ హోరీయులు యొక్క బహిష్కరణ జరుగుతుంటే, వాయువ్య మెసొపొతమియ మరియు కనాను మధ్య తండాలుగా ప్రయాణం చేస్తున సమయంలో దీని గురించి యాకోబు వినియుండవచ్చును. హోరీయులను తొలగిస్తున్న సమాచారం యాకోబుకు తన అన్న యొక్క సైనిక సామర్థ్యం మరియు ఏశావును కలువుటకు గల తన భయమును తీవ్రపరచినట్లుగా సూచిస్తుంది.

తన సోదరుని తృప్తి పరచేందుకు, **ఏశావును ప్రభువుగా** పిలువమని పితరుడు తన దూతలకు అజ్ఞాపించెను; వారి యజమానుని గురించి తన అన్నయ్య **సేవకుడిగా** మాట్లాడవలెను. ఇష్టపూర్వకముగా అతనికి సమర్పించుకొనుట చేత ఏశావుకు జరిగించిన దురహంకార క్రియలను సరిచేసుకొనుటను మరియు సమాధానమైన ఐక్యతను కోరుకొనెనని ఇలాటి అభినందన తెలియజేస్తుంది. ఇస్సాకు పొరపాటున తన కిచ్చిన దీవెనలకు యాకోబు యొక్క భాష వ్యతిరేకముగా నున్నది: "జనములు నీకు దాసులగుదురు, . . . నీ తల్లి పుత్రులు నీకు సాగిలపడుదురు" (27:29). ఇది ఏశావు కొరకు ఇస్సాకు మాటలాడిన మాటలకు కూడ వ్యతిరేకముగా నున్నది: "నీ సహోదరునికి దాసుడవగుదువు" (27:40).

ఇంకా, యాకోబు ఇంతవరకు **లాబాను వద్ద** సుదీర్ఘ నివాసము నుండి **పశువులు మరియు గాడిదలు, మందలు** పెద్ద పరివారమైన **దాసదాసీలతో సమృద్ధిగా దీవెనలు పొంది** తిరిగివస్తున్నానని దూతలు ఏశావుకు చెప్పవలెను. అప్పుడు వారు (ఏశావు)కు ఆయనయందు **కటాక్షము కలుగుటకు గల** తన ఆశను ప్రకటించవలెను. "కటాక్షము"కు పదము חֵן (*chen*), "దయ" అని కూడ అర్థం.[4] తను అర్హత కలిగిన కఠినమైన శిక్షకు బదులుగా దయ, కరుణ మరియు సమ్మతిని తన సహోదరుని నుండి కోరుకొనెను.

## దూతల యొక్క భయముకలిగించు వార్త (32:6-8)

**[6]ఆ దూతలు యాకోబునొద్దకు తిరిగివచ్చి–మేము నీ సహోదరుడైన ఏశావునొద్దకు వెళ్లితిమి; అతడు నాలుగువందలమందితో నిన్ను ఎదుర్కొన వచ్చుచున్నాడని చెప్పగా [7]యాకోబు మిక్కిలి భయపడి తొందరపడి [8]ఏశావు ఒక గుంపు మీదికి వచ్చి దాని హతము చేసినయెడల మిగిలిన గుంపు తప్పించుకొనిపోవుననుకొని, తనతోనున్న జనులను మందలను పశువులను ఒంటెలను రెండు గుంపులుగా విభాగించెను.**

**వచనము 6. యాకోబు** పంపిన **దూతలు** అతను అనుకున్నదాని కంటే త్వరగానే **తిరిగి వచ్చారు.** వారు సమావేశంలో ఏమి జరిగిందో వాక్యములో

చెప్పబడలేదు; అయితే, దూతల నుండి వచ్చిన వార్త మాత్రం భయంకరమైనది. ఏశావు **నాలుగువందలమందితో** సమీపిస్తున్నాడని వారు చెప్పెను. తన ఆలోచన విఫలమైనదని యాకోబు అనుకున్నాడు; తన సంపద గురించి ప్రస్తావించడం ఏశవుపై ఉద్దేశించినదానికంటే వ్యతిరకంగా ప్రభావం చూపించి ఉండవచ్చు. తనకు సంబంధించిన వాటిలో ఇకపై ఎన్నడు పాల్గొనుటకు ఇష్టంలేని విషయం తన సహోదరునికి తెలియాలని యాకోబు అనుకున్నాడు. 32:5లో చెప్పబడిన యాకోబు సంపద ఏశావు ఏమి కోరినను ఇవ్వడానికి గల ఇష్టమును తెలియజేస్తుంది. నిజంగా, ముందుగా చేసిన మోసం మరియు కుయుక్తి నుండి బయటపడి తన జన్మహక్కు నష్టం కొరకు మరియు మరణపడక దీవెనల కొరకు యాకోబు ఏశావుకు ఏదోఒకటి ఇవ్వాల్సియుంది.

**వచనములు 7, 8. యాకోబు**ను ప్రశాంతంగా ఉంచుటకు బదులు దూతలు **మిక్కిలి భయపడి తొందరపడేటట్లు** చేశారు. నాలుగువందలమంది అనేది ఒక పెద్ద సైన్యం,[5] మరియు యాకోబు మనుషులు దాడి చేస్తారనుకొనకపోతే లేదా అతనే స్వయంగా తన సోదరునికి వ్యతిరకముగా దాడిని ప్రారంభించాలనుకొనకపోతే ఏశావు అంత పెద్దదైన బలగమును తచ్చేవాడు కాదేమో. వాస్తవంగా, గొప్ప సంపదగలిగిన మందతో మరియు అనేక దాసులతో కనానుకు తిరిగి వచ్చేటప్పుడు యాకోబు మనస్సులో ఏమి జరుగుతుందో ఏశావుకు తెలియదు. గొర్రెలను మరియు మందలను కాయడానికి యాకోబుకు తరువాత వారు అవసరం, కానీ వాటి యజమాని ఆజ్ఞాపించినట్లయితే అవి ఆయన కొరకు పోరాడవచ్చు. ఎటువంటి పరిస్థితి అయినా ఏశావు మాత్రం సిద్ధపడి వస్తున్నాడు.

పెద్ద సంఖ్యలో అతని సోదరుడు తనను ఎదుర్కొన్న విధానం యాకోబును భయభ్రాంతి చేసింది, తన భయము తనను స్తభింపజేయలేదు. ఆయన ఎప్పుడూ ఒక విజయవంతమైన కుట్రదారుడిగా ఉన్నాడు, మరియు ఇప్పటికీ అతడు చమత్కారము కలిగియున్నాడు. అందుచేత, అతడు **తనతోనున్న జనులను మందలను** మరియు **పశువులను ఒంటెలను రెండు గుంపులుగా విభాగించుటకు** ప్రణాళికను రూపొందించెను. అతని ఆలోచన ఏమిటంటే ఒకవేళ **ఏశావు ఒక గుంపును** హతమార్చిన యెడల, మిగిలియున్న **గుంపు తప్పించుకొనిపోవుటకు** వీలుపడుతుంది. "గుంపు" *mach*$^{a}$*neh*కు హెబ్రీ పదము మరియు 32:2లో "గుంపు"కు అదే పదము: "యాకోబు వారిని (దూతలను), 'ఇది దేవుని సేన.' . . ." అని చెప్పెను.

## దేవునికి యాకోబు యొక్క మొర (32:9-12)

**[9]అప్పుడు యాకోబు-నా తండ్రియైన అబ్రాహాము దేవా, నా తండ్రియైన ఇస్సాకు దేవా,-నీ దేశమునకు నీ బంధువులయొద్దకు తిరిగి వెళ్లుము, నీకు మేలు చేసెదనని నాతో చెప్పిన యెహోవా, [10]నీవు నీ సేవకునికి చేసిన సమస్తమైన**

**ఉపకారములకును సమస్త సత్యమునకును అపాత్రుడను, ఎట్లనగా నా చేతి కర్రతో మాత్రమే యీ యొర్దాను దాటితిని; ఇప్పుడు నేను రెండు గుంపులైతిని. [11]నా సహోదరుడైన ఏశావు చేతినుండి దయచేసి నన్ను తప్పించుము; అతడు వచ్చి పిల్లలతో తల్లిని, నన్ను చంపునేమో అని అతనికి భయపడుచున్నాను. [12]నీవు-నేను నీకు తోడై నిశ్చయముగా మేలు చేయుచు, విస్తారమగుటవలన లెక్కింపలేని సముద్రపు ఇసుకవలె నీ సంతానము విస్తరింపజేయుదునని సెలవిచ్చితివే అనెను.**

**వచనము 9.** ఈ సందర్భమునకు ముందు **యాకోబు** యొక్క ప్రత్యేక ప్రార్థనల గురించి వాక్యములో బహిర్గతం చేయలేదుగానీ ఏదీ లేదు అని నమ్మడానికి కష్టంగా ఉంటుంది. ఇది మర్యాద గల మొదటి ప్రార్థన అని కొందరు అంటారు.[6] చివరకు పితరుడు దేవునితో ఒక వ్యక్తిగత సంబంధంమును ప్రారంభిస్తున్నాడని మరియు ఇది అతని సోదరునితో సరియైన సంబంధము అభివృద్ధి పరచుకొనుటకు ఇది ప్రాముఖ్యం అని అతని ప్రార్థన సూచిస్తుంది. అతను (తన) **తండ్రియైన అబ్రాహాము**[7] **మరియు** (తన) **తండ్రియైన ఇస్సాకును** పిలచుటతో తన ప్రార్థన ప్రారంభమైంది. ఇరవై యేండ్ల క్రిందట బేతేలులో యెహోవా తన గురించి పితరునికి ఈ విధముగా తెలియపరచుకొనెను (28:13).

ఎల్లప్పుడు బేరం ఆడేవాడిగా, యాకోబు రెండు విషయముల గురించి దేవునికి జ్ఞాపకము చేసెను: (1) [నీవు] **నీ దేశమునకు నీ బంధువులయొద్దకు తిరిగి వెళ్లుమని** [నేను] **నాకు చెప్పితివి.** అయితే, ఇప్పుడు అతడు దేవుడు అజ్ఞాపించిన దానిని చేస్తున్నాడు కాబట్టి, తన పనికి ఆటంకం కలిగించి తన ప్రాణమునకు అపాయం కలిగించు ఒక భయంకరమైన సంక్షోభమును ఎదుర్కొనుచున్నాడు. అందుచేత, వాగ్దానము యొక్క రెండవ భాగమును పూర్తి చేయమని యాకోబు దేవుడ్ని వేడుకొనెను: (2) **నీకు మేలు చేసెదను.** మరింత అక్షరార్థంగా, హెబ్రీ వాక్యం చెప్తుంది, "నీకు మేలు కలుగజేసెదను" (NRSV; NJB; ESV చూడండి).

**వచనము 10.** ఈ సమయము తరువాత, యాకోబు చివరిగా దేవుని యెదుట అర్పించుకొనెను. ఏశావుకు చంపాలని మనస్సు కలుగజేసిన అతని మోసపు మాటలు మరియు పనులను గూర్చి అతను మాట్లాడనప్పటికీ, కనీసం తనను గూర్చి తాను చెప్పుకొనెను. **దేవుడు** అనేక సంవత్సరములు అతనికి చూపిన **సమస్తమైన ఉపకారములకును సమస్త సత్యమునకును అపాత్రుడను** అని ఒప్పుకొనెను. ఈ క్లిష్ట పరిస్థితి మధ్యలో ఆ ఒప్పుకోలు ఒక ఆత్మీయ మార్పు చోటుచేసికోవడం మొదలైనట్లు సూచిస్తుంది. అతను ఏశావుకు సమర్పించుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు మరియు దేవుని యెదుట అనర్హునిగ ఉన్నట్లుగా గుర్తించాడు. ఇరవై సంవత్సరాల మునుపు హారానుకు వెళ్లేటప్పుడు **యొర్దాను దాటేటప్పుడు** అతని వద్ద ఒక **కర్ర** తప్ప ఏమీ లేదని చెప్పాడు; ఇప్పుడు కనానుకు తిరిగి వచ్చేటప్పుడు అతనికి **రెండు గుంపుల** భార్యలు,

పిల్లలు, సేవకులు మరియు అనేకమైన జంతువులు ఉన్నవి.

**వచనము 11.** సంవత్సరములన్నిటా యాకోబు జీవితంలో దేవుని యొక్క గొప్ప దీవెనలు వ్యర్థమా? యాకోబు ఇప్పుడు ప్రతి ఒక్కటి కోల్పోవాలా, అతని సహోదరుడైన **ఏశావు** మరియు అతని మనుష్యుల **చేతిలో**, అతని జీవితం సైతం కోల్పోవాలా? పితరుని యొక్క హృదయ ప్రార్థన విమోచన కొరకు దేవునికి మొర. అతని **సోదరుడు వచ్చి పిల్లలతో తల్లిని**, అతనిని మరియు అతని కుటుంబమును **చంపునేమో అని భయమును** వ్యక్తం చేసెను.

**వచనము 12.** అప్పుడు, దేవుడు మర్చిపోయినప్పటికీ, **లెక్కింపలేని సముద్రపు ఇసుకవలె నీ సంతానము** మరియు సంపద **విస్తరింపజేస్తానని** చెప్పిన దేవుని వాగ్దానమును పితరుడు దేవునికి గుర్తు చేసెను (28:14; 13:16; 15:5; 22:17; 26:4). యాకోబు నమ్మి-మరియు దేవుడ్ని ఒప్పించుటకు చూసెను-అవి ఏశావుతో మరియు అతని మనుష్యులతో రాబోవు సమావేశము వలన అబ్రాహామునందలి ఆశీర్వాదములతో సంబంధము కలిగియున్న సమస్త దేవుని ప్రణాళిక మరియు ఉద్దేశమునకు ముప్పు ఉన్నది. స్పష్టంగా, మొదటిసారి, తనను మరియు తన కుటుంబమును రక్షించుకొనుటకు అతడు నిస్సహాయుడుగా నున్నాడు.

## యాకోబు యొక్క యుక్తి పద్ధతి (32:13-21)

**13అతడు అక్కడ ఆ రాత్రి గడిపి తాను సంపాదించిన దానిలో తన అన్నయైన ఏశావు కొరకు ఒక కానుకను 14అనగా రెండువందల మేకలను ఇరువది మేకపోతులను రెండువందల గొర్రెలను ఇరువది పొట్టేళ్లను 15ముప్పది పాడి ఒంటెలను వాటి పిల్లలను నలువది ఆవులను పది ఆబోతులను ఇరువది ఆడుగాడిదలను పది గాడిద పిల్లలను తీసికొని మందమందను వేరు వేరుగా 16తన దాసులచేతి కప్పగించి-మీరు మందమందకు నడుమ ఎడముంచి నాకంటే ముందుగా సాగిపొండని తన దాసులతో చెప్పెను. 17మరియు వారిలో మొదటివానితో-నా సహోదరుడైన ఏశావు నిన్ను ఎదుర్కొని-నీవెవరివాడవు? ఎక్కడికి వెళ్లుచున్నావు? నీ ముందరనున్నవి ఎవరివని నిన్ను అడిగినయెడల 18నీవు-ఇవి నీ సేవకుడైన యాకోబువి, ఇది నా ప్రభువైన ఏశావుకొరకు పంపబడిన కానుక, అదిగో అతడు మా వెనుక వచ్చుచున్నాడని చెప్పుమని ఆజ్ఞాపించెను. 19అట్లతడు నేను ముందుగా పంపుచున్న కానుకవలన అతని సమాధానపరచిన తరువాత నేను అతని ముఖము చూచెదను; అప్పుడతడు ఒకవేళ నన్ను కటాక్షించుననుకొని-మీరు ఏశావును చూచినప్పుడు ఆ చొప్పున అతనితో చెప్పవలెననియు 20మీరు-ఇదిగో నీ సేవకుడైన యాకోబు మా వెనుక వచ్చుచున్నాడని చెప్పవలెననియు రెండవవానికిని మూడవవానికిని మందల వెంబడి వెళ్లినవారికందరికిని ఆజ్ఞాపించెను. 21అతడు కానుకను తనకు ముందుగా**

**పంపించి తాను గుంపులో ఆ రాత్రి నిలిచెను.**

**వచనము 13.** యాకోబు "మహనయీము" అను పేరు పెట్టిన స్థలమందు **ఆ రాత్రి గడిపెను.** దేవుని రక్షణ కోరుకోవడం మాత్రమే సరిపోదు ఎందుకంటే తన అన్నతో తప్పును సరిదిద్దుకోవడం కూడా ఆయన బాధ్యత. శౌర్యముగల **బహుమతితో** (מִנְחָה, *minchah*) కూడిన ఒక ప్రణాళికను యాకోబు ఏర్పాటుచేసుకొనెను. ఈ పదము పాత నిబంధనలో అధికారికి చెల్లించిన పన్నుకు కొన్ని సార్లు ఉపయోగపడుతుంది (2 సమూయేలు 8:2, 6; 2 రాజులు 17:4; హోషేయ 10:6) కానీ, మరికొన్నిసార్లు ఇది స్వచ్ఛంద లేదా సమర్పణ బహుమతిని సూచిస్తుంది (4:3-5; 43:11, 15; న్యాయాధిపతులు 6:18; 1 రాజులు 10:25). ఈ సందర్భంలో, *minchah* **అనేది ఏశావు** యాకోబుకు విధించిన పన్నును మాత్రం సూచించదు; బదులుగా, ఇది పెద్ద సంఖ్యలో ఇచ్చిన జంతువుల ఉదార బహుమతి. చాలా కాలం క్రితం జన్మ హక్కును పొందుటలో మరియు మరణ పడక దీవెనలను దొంగిలిడంలో యాకోబు చేసిన మోసము మరియు కుయుక్తికి పరిహారంగా ఇవి తన అన్నకు క్రమంగా పంపబడెను.

**వచనములు 14, 15.** ఏశావుకు యాకోబు ఇచ్చిన బహుమతి సంఖ్య అద్భుతముగా ఉన్నది: మొత్తం 550. వివిధ రకాల పరిమాణం హారానులో యాకోబు యొక్క పరిస్థితి ఎంత లాభదాయకంగా మరియు విజయవంతంగా ఉన్నదో తెలియజేస్తుంది.[8] మొదట, రచయిత **రెండువందల మేకలను ఇరువది మేకపోతులను** సూచించెను, తరువాత సమాన సంఖ్యలో గొర్రెల గురించి సూచించెను: **రెండువందల గొర్రెలను ఇరువది పొట్టేళ్లను** అప్పుడు **ముప్పది పాడి ఒంటెలను వాటి పిల్లలను నలువది ఆవులను పది ఆబోతులు.** చివరగా, జాబితాలో **ఇరువది ఆడుగాడిదలను పది గాడిద పిల్లలు** చేర్చబడినవి. ప్రతి జంతువుల గుంపులో మందలను ఇంకా అబివృద్ధి పరచడానికి ఒక మగ మరియు ఆడ కలిగియున్నవి. యాకోబు కానుక యొక్క పరిమాణం తన తండ్రి దీవెనలను మరియు జన్మహక్కును ఆక్రమించుకుని అతను కలుగచేసిన నష్టం యొక్క దౌష్ట్యంను గ్రహించెననడానికి సూచన.

**వచనము 16.** తన అన్న కోపమును శాంతించడానికి జంతువులను **గుంపు** వెనుక గుంపును పంపి అతనిని ముగ్ధుని చేయాలని యాకోబు ప్రణాళిక వేసెను. అతడు ప్రతి జంతువుల గుంపును **తన దాసులచేతి కప్పగించి,** మరియు **నడుమ ఎడముంచి** తనకు ముందుగా వెళ్లమని వారిని హెచ్చరించెను.

**వచనములు 17, 18. ఏశావు** ప్రయాణం చేస్తున్న మార్గములో వివిధ గుంపులు వేరువేరు స్థలములో ఉండాలి. ఏశావు నిలచి సేవకుల గురించి, **జంతువుల** గురించి, మరియు తమ యజమాని గురించి అడిగిన ప్రతిసారి వారు ఒకే సమాధానం ఇవ్వాలి, **ఇవి నీ సేవకుడైన యాకోబువి, ఇది నా ప్రభువైన ఏశావుకొరకు పంపబడిన కానుక.** యాకోబు వారి **వెనుక వచ్చుచున్నాడని**

ఏశావుకు చెప్పమని వారిని హెచ్చరించెను.

**వచనము 19.** మార్గములో ఎంత మంది సేవకులను మరియు **మందలను** యాకోబు మొహరింపజేసాడో వాక్యములో చెప్పబడలేదు. మూడింటిని గురించి వివరణ ఇస్తూ ఆ మూడు గుంపులు తరువాత మిగిలినవి అనుసరించాలని క్లుప్త వివరణ మాత్రం ఇవ్వబడెను.

**వచనము 20.** అదనంగా, పితరుడు ప్రతి మందకు కాపరియైన సేవకునితో ఇలా చెప్పమని హెచ్చరించెను, **ఇదిగో నీ సేవకుడైన యాకోబు మా వెనుక వచ్చుచున్నాడని చెప్పవలెనను.** ఈ యుక్తి తన సోదరుడికి ప్రతి జంతువుల మందలను బహుమతిగా ఇచ్చిచుండగా ఏశావు కోపమును శాంతింపజేయుటకు చేసినట్లు అర్థం. "సమాధానం" హెబ్రీ క్రియా పదమును כָּפַר (*kapar*), అనువదిస్తుంది, అంటే "కప్పుట" అని అర్థం. యాకోబు ఆలోచన అక్షరార్థంగా ఇలా అనువదించవచ్చు, "నేను బహుమతి ద్వారా అతని ముఖమును కప్పెదను." అర్పణ సందర్భంలో, *kapar* అంటే "ప్రాయశ్చిత్తము చేయు," సమాధనపరచు,"[9] లేదా "అనుగ్రహపరచు" అని అర్థం.[10] అయితే, మానవుని శాంతిపరచు" అని సూచిస్తుంది (2 సమూయేలు 21:3; సామెతలు 16:14). ఏశావు **ముఖం** చూసినప్పుడు, అతని సోదరుడి దృష్టి కోపమును చూపకూడదు అని యాకోబు అర్థం; యాకోబును సమాధానంగా అంగీకరించునంతగా సమాధానపడాలి. **నన్ను కటాక్షించును** అనునది "అతను నా ముఖము నెత్తును" అను ఒక హెబ్రీ జాతీయం యొక్క అనువాదం.

**వచనము 21.** ఏశావు కొరకు బహుమతిగా యేర్పరచబడిన జంతువుల మందలతో సేవకులు ముందుగా వెళ్లినప్పుడు, యాకోబు **గుంపులో ఆ రాత్రి నిలిచెను.**

## యాకోబు దూతతో పెనుగులాడుట (32:22-32)

**[22]ఆ రాత్రి అతడు లేచి తన యిద్దరు భార్యలను తన యిద్దరు దాసీలను తన
పదకొండుమంది పిల్లలను తీసికొని యబ్బోకు రేవు దాటిపోయెను. [23]యాకోబు
వారిని తీసికొని ఆ యేరు దాటించి తనకు కలిగినదంతయు పంపివేసెను. [24]యాకోబు
ఒక్కడు మిలిగిపోయెను; ఒక నరుడు తెల్లవారు వరకు అతనితో పెనుగులాడెను.
[25]తాను అతని గెలువకుండుట చూచి తొడగూటిమీద అతనిని కొట్టెను. అప్పుడతడు
ఆయనతో పెనుగులాడుటవలన యాకోబు తొడ గూడువసిలెను. [26]ఆయన-
తెల్లవారుచున్నది గనుక నన్ను పోనిమ్మనగా అతడు-నీవు నన్ను ఆశీర్వదించితేనే
గాని నిన్ను పోనియ్యననెను. [27]ఆయన-నీ పేరేమని యడుగగా అతడు-యాకోబు
అని చెప్పెను. [28]అప్పుడు ఆయన—నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి
గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలే గాని యాకోబు అనబడదని చెప్పెను.
[29]అప్పుడు యాకోబు-నీ పేరు దయచేసి తెలుపుమనెను. అందుకాయన-నీవు**

**ఎందునిమిత్తము నా పేరు అడిగితివని చెప్పి అక్కడ అతని నాశీర్వదించెను. 30యాకోబు- నేను ముఖాముఖిగా దేవుని చూచితిని అయినను నా ప్రాణము దక్కినదని ఆ స్థలమునకు పెనూయేలు అను పేరు పెట్టెను. 31అతడు పెనూయేలు నుండి సాగిపోయినప్పుడు సూర్యోదయమాయెను; అప్పుడతడు తొడకుంటుచు నడిచెను. 32అందుచేత ఆయన యాకోబు తొడగూటిమీద తుంటినరము కొట్టినందున నేటివరకు ఇశ్రాయేలీయులు తొడ గూటిమీదనున్న తుంటినరము తినరు.**

**వచనములు 22, 23.** యాకోబు ఏశావును కలుసుకొనుటకు తన సేవకులతో సిద్ధపాట్లు చేసినప్పటికీ, 32:21లో చివరి ప్రకటన యాకోబు "గుంపులో ఆ రాత్రి నిలిచెను" అని చెప్తుంది. విశ్రాంతి పొందుటకు సిద్ధపడినప్పుడు, ఇరవై సంవత్సరాల తరువాత తన సోదరుని ముఖము చూడాలనే చింత తన నిద్రను దొంగిలించింది. వాక్యము చెప్తుంది **ఆ రాత్రి అతడు లేచి తన యిద్దరు భార్యలను తన యిద్దరు దాసీలను తన పదకొండుమంది పిల్లలను తీసికొని యబ్బోకు రేవు దాటిపోయెను** (Wadi Zerqa). యబ్బోకు రేవు మృత సముద్రమునకు సుమారుగా ఇరవై మైళ్ళ ఉత్తరమున, యోర్దాను ప్రాంత పైతట్టు భూములలోని దాని మూలం నుండి యాభై మైళ్ళు పడమర దిక్కున ప్రవహించి యోర్దానులో కలిసే ఉపనది.

యాకోబు "పదకొండుమంది పిల్లలు" అనేది గందరగోళంగా ఉంది ఎందుకంటే ఈ సమయానికి అతనికి పన్నెండు మంది పిల్లలు: పదకొండు కుమారులు మరియు ఒక కుమార్తె, దీన ఉన్నారు (30:21). יְלָדִים (*y^e^ladim*) అను హెబ్రీ పదము సాధారణంగా పాత నిబంధనలో "పిల్లలు" అని అనువదించబడిన విషయం నిజమే అయినప్పటికీ, ఈ సందర్భం దీన చేర్చబడలేదు కాబట్టి "కుమారులు" అను అనువాదమును కోరుకుంటుంది[11] (KJV; NKJV; NEB; REB; NIV; NCV; NLT చూడండి). ఆమెను చేర్చలేదనడానికి కారణం, 32:28లో మొదట "ఇశ్రాయేలు" అను పేరు యాకోబుకు ఇవ్వబడెను. అది తదుపరి పన్నెండు కుమారుల సంతానమయిన జనముకు అనువర్తించబడింది. ఇశ్రాయేలు దేశం స్థాపించడంలో దీన పాత్ర ఏమీ లేనందువలన, 34లో ఆమె పేరు ఉన్నప్పటికినీ, రచయిత ఆమెను ఇక్కడ జతపరచలేదు.[12] అయితే, యాకోబు **తనతో నున్న వాటన్నిటితో** తన కుటుంబమును, సేవకులను, గొర్రెలమందలను రేవు అవతలికి **పంపెను.**

**వచనము 24.** తన పరివారంకు వేరుగా యబ్బోకు రేవుకు మరో ప్రక్క **యాకోబు ఒక్కడే** ఎందుకు మిగిలిపోయాడో వాక్యములో చెప్పబడలేదు. పితరుడు వేరుగా ఉండుటకు అనేకమైన కారణాలు చెప్పవచ్చును: ధర్మం, భయం, వ్యక్తిగత ఆత్మశోధన అవసరం, లేదా ఏశావు రాక యొక్క అదృష్ట సమయం దగ్గరపడుతుంది గనుక దేవునితో ఏకాంత సమయం. యాకోబు ఒక్కడే ఉండటానికి కారణం ఎదైనా సరే, ఇది ఒక ముఖ్యమైన వేదాంత కారణం. సాకు,

కపటము, సంపద, లేదా ఏ రూపమైన రక్షణ లేకుండా చివరకు దేవుడ్ని ఎదుర్కొనెను. దేవుని దృష్టి కోణంలో, యాకోబు యొక్క శారీరక పోరాటం, తన అన్నతో గాక తన సొంత మోసముతో, కపటముతో మరియు తన స్వార్థపు మార్గములతో పోరాటంగా ఉంది. బహుశా అందుకే ఆ మనిషి యాకోబుపై దాడి చేసెను మరియు **తెల్లవారు వరకు అతనితో పెనుగులాడెను.** ఈ తీవ్రమైన పరిస్థితికి సంబంధించి, ప్రశ్న సహజంగా పుడుతుంది: "ఈ మర్మమైన వ్యక్తి ఎవరు?" 32:38 వరకు వాక్యము అతడు "దేవుడు" అని చెప్పేవరకు తెలియదు. శతాబ్దాల తరువాత, హోషేయ అతనిని "దేవుడు" మరియు "దేవదూత" అని గ్రహించాడు (హోషేయ 12:3, 4). ఈ దూత కొన్నిసార్లు దేవుని వలె మాట్లాడెను, మరియు నరుని వలె కనపడెను (16:7పై వ్యాకరణమును చూడండి).[13]

**వచనము 25.** యాకోబు కోణం నుండి రచయిత ఈ వింత సంఘటనల వివరణను కొనసాగించెను; అందుచేత, ఆ వింత వ్యక్తి పితరుడిపై దాడి చేసెను మరియు వారి మధ్య పోట్లాట మొదలయింది. ఆ వ్యక్తి (దూత) **యాకోబుపై గెలువలేను** అని గ్రహించే అంత వరకు ఈ పెనుగులాట కొంత కాలం పాటు కొనసాగింది. యాకోబు తనను ఓడించలేక ఉండునట్లును, సమఉజ్జీగా యాకోబుతో పోరాడుటకుగాను ఆ దూత తనను తాను తగ్గించుకొని ఉంటాడు. ఇతర మానవులతో పోల్చితే యాకోబు బలహీనమైన వాడేమి కాదు. ఇరువది సంవత్సరాల క్రితం, బావి దగ్గర అనేక కాపరుల శ్రమతో కూడుకున్న ప్రయత్నంతో సాధ్యపడే రాతిని దొర్లించే క్రియను ఆయన ఒక్కడుగానే చేశాడు (29:10). ఈ పితరుని ఓడించలేమని ఆ దూత తెలుసుకున్నప్పుడు, **అతడు** [యాకోబు యొక్క] **తొడ గూటిమీద కొట్టెను**, మరియు **ఆ తొడగూడు వసిలెను.** అయినను, యాకోబు లొంగిపోవుటకు ఒప్పుకొనలేదు గనుక ఈ కుస్తీ పోటీ కొనసాగింది.

**వచనము 26.** సమయము గడిచిన కొలదీ ఈ ఇద్దరు కుస్తీదారులు అలసిపోయారు. అప్పుడు ఈ కుస్తీ పోటీ కాస్త మాటల యుద్ధంగా మారింది. ఆ దూత యాకోబుతో, **తెల్లవారుచున్నది గనుక నన్ను పోనిమ్మని** అన్నాడు. వెలుతురు వచ్చి తన గుర్తింపును బయలుపరచాలని బహుశా ఆ దూత అనుకోలేదు, కాని తన ప్రత్యర్థి ఒక దైవికమైన వ్యక్తి అని అప్పటికే యాకోబు అంచనా వేశాడు. ఆ అపరిచితునితో యాకోబు బదులిస్తూ, **నీవు నన్ను ఆశీర్వదిస్తేనే గాని నిన్ను పోనియ్య**నన్నాడు. ఆఖరుగా, నిరాశాకరమైన ఈ సందర్భంలో యాకోబు తన నిస్సహాయతను వ్యక్తపరచాడు: ఏశావు త్వరలో అక్కడకు వస్తాడని యాకోబుకు తెలుసు, మరియు తన సహోదరుని కోపాగ్ని వలన తనుగాని తన ప్రియులైనవారు గాని బ్రదికి ఉంటారా అనేది యాకోబుకు ఖచ్చితంగా తెలిసిలేదు.

**వచనము 27. నీపేరేమని** ఆ దూత అడిగినప్పుడు ఆ పితరుడు **యాకోబు** అని బదులిచ్చాడు. దైవికమైన ఈ వ్యక్తికి ఖచ్చితంగా యాకోబు యొక్క పేరు తెలిసే ఉంటుంది, అలాగే అతని గుణము కూడా తెలిసే ఉంటుంది. తన పేరు

నిజముగా తన గుణమును తెలియజేస్తుంది గనుక తన పేరును తెలుపవలసినదిగా యాకోబును దూత కోరాడు; తన సహోదరుని కపటము మరియు మాయ ద్వారా "మోసగించిన" తన యొక్క వంచక గతమును (27:36) పరిగణలోనికి తీసుకొనునట్లు ఈ పేరు చేసింది. తన పాత పేరును మరియు దానియొక్క చాలని సామీప్యాన్ని ఒప్పుకోవడం అనేది యాకోబును ఒక నూతన పేరు పొందుకొనునట్లు ఆయనను సిద్ధపరుస్తుంది.

**వచనము 28. తన పేరు** ఇకమీదట "మడిమెను పట్టుకొనువాడు" అనే అర్థాన్నిచ్చే **యాకోబు** (25:26; 27:36 చూడండి) అనబడదు **కాని ఇశ్రాయేలు** అనబడుతుంది అని పితరునికి ఆ దూత తెలియజేశాడు. "ఇశ్రాయేలు" అను పేరునకు గల ఖచ్చిత అర్థాన్ని గూర్చి భాషా పండితులు ఒక ఏకాభిప్రాయానికి రాలేకపోయినా గాని, దాని అర్థము "దేవుని యొక్క రాకుమారుడు" అని KJV అనువాదం సూచిస్తుంది. NIVలోని సూచనలు చూస్తే "ఇశ్రాయేలు" అనే మాటకు "దేవునితో పోరాడువాడు" అనే అర్థాన్ని ఇస్తుంది. హెబ్రీ పదమునకు అయితే "దేవుడు గెలుస్తాడు" లేదా "ఏల్ [దేవుడు] కాపాడునుగాక"[14] అనే అర్థాలు వస్తాయి; కాని ఈ అర్థాలు "ఇశ్రాయేలు" అను పేరునకు దూత ఇచ్చిన వివరణను—**నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి**—విబేధిస్తుంది. "ఇశ్రాయేలు" అను పేరునకు గల అర్థము వ్యతిరేకమైనవిగా ఉన్నాయి: యాకోబు దేవునికి విధేయుడగుటకు సిద్ధపడి తన జీవితంలో దేవుడు గెలుచుటకు అనుమతించినప్పుడు మాత్రమే తన సొంత పరిస్థితులను అధిగమించుటకు యాకోబుకు సాధ్యపడింది. ఇరత పరిశుద్ధ గ్రంథపు కథనములలో చూస్తే, పేరు మార్చబడినప్పుడు, అది గుణము మరియు జీవితములోని మార్పులను కూడా సూచిస్తుంది (17:4, 5, 15, 16; సంఖ్యా. 13:16; యోహాను 1:40-42). ఇక్కడ అదే జరుగునట్లుగా ఉంది. పేరు మార్పిడి యాకోబుపై మరియు ఆయన సంతానముపై దేవుని ఆశీర్వాదములతో వచ్చింది.

**వచనము 29.** వింతయైన ఈ అపరిచితుని మాట **యాకోబుకు** నూతన స్థైర్యాన్ని ఇచ్చింది. వాస్తవంగా ఆయన విజయవంతుడు కాకపోయినా కూడా, దూతరూపంలో ఉన్న ఈ ప్రత్యర్థిని కూడా భౌతికంగా యాకోబు ఓడించలేదు; ఇప్పుడు ఆయనతో మాటలపరంగా సమఉజ్జీ కావాలని అనుకున్నాడు. ఆయన ఒక విన్నపాన్ని అడగ తెగించాడు: **నీ పేరు దయచేసి తెలుపుము.** ప్రాచీన ప్రపంచంలో, ఒక వ్యక్తి పేరును తెలుసుకోవడం అనేది సదరు వ్యక్తికి అనుమతిని ఇచ్చేది. అన్యుల మధ్యనైతే, దైవిక వ్యక్తిపై గల శక్తిని ఇది తరచు సూచించేదిగా ఉంది. యాకోబు విన్నపానికి దూత నేరుగా స్పందించకపోవడానికి ఇదే కారణమై ఉండవచ్చు; బదులుగా ఆ దూత **ఎందునిమిత్తము నా పేరు అడిగితివి** అని అన్నాడు (న్యాయాధి. 13:17, 18 చూడండి). "యాకోబు, నేనెవరినో నీవు గ్రహించలేదా?"[15] అని అన్నట్లుగా ఈ ప్రశ్న యొక్క పేరు అర్థముగా ఉంది. ఆ కుస్తీదారునితో పితరుడు ఈ విషయాన్ని ఇంకా కొనసాగించలేదు, మరియు **అక్కడ**

**ఆయనను ఆశీర్వదించెను** అని రచయిత చెప్పుటతో వారి సంభాషణ అర్ధంతరంగా ఆగిపోయింది. యాకోబుపై ఆ దూత పలికిన ఆశీర్వాదం తెలియనిదిగానే ఉంది.

**వచనము 30.** ఈవిధంగా ఎదుర్కొనుట వలన, **ఆ స్థలమునకు యాకోబు పెనీయేలు** అని పేరు పెట్టాడు. అయినను, ఇతర వచనములలో (తరువాతి వచనంతో కలిపి) వేరు విధమైన "పెనూయేలు" అనే పదం ప్రయోగించబడింది (32:31; న్యాయాధి. 8:8, 9; 1 రాజులు 12:25). ఈ రెండు పదములకు అర్ధము "దేవుని ముఖము," కాని "పెనీయేలు" అనే పదము హెబ్రీ వాక్యభాగంలో యాకోబు ఇచ్చిన వివరణకు దగ్గరగా ఉంది.[16] **నేను ముఖాముఖిగా దేవుని చూచితిని** [ פָּנִים אֶל־פָּנִים, *panim 'el panim*] **అయినను నా ప్రాణము దక్కినది** అని ఆయన ఆశ్చర్యంగా అన్నాడు (16:13పై గల వ్యాఖ్యలను చూడండి). నిజానికి ఎవరు కూడా దేవుని తాను ఉన్నట్లుగా చూడలేరు, ఎందుకంటే ఆ విధంగా చేయడం అనేది సదరు వ్యక్తిని నైతికమైన ప్రమాదంలోనికి నెట్టుతుంది (నిర్గమ. 33:20). యోహాను 1:18లో "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు" అని చదువుతాం (1 తిమోతి 6:16; 1 యోహాను 4:12 చూడండి). ఆయన నరమాత్రునికి "అద్రుశ్యుడైన" వాడు (కొలస్సీ. 1:15). దేవునితో యాకోబు ఎదుర్కోలు అనేది నిజానికి ఆయన దూతతో అని హోషెయా అన్నాడు (హోషెయా 12:3, 4). ఈ విధమైన వివరణ అనేది పితరులకు దేవుడిచ్చిన theophanies (దైవిక ప్రత్యక్షతలు)కు అనుగుణంగా ఉంది (17:1-22; 22:11, 15; 28:12, 13; 31:11-13 చూడండి). కృపద్వారా, దేవుని యొక్క వివిధమైన ప్రత్యక్షతలను చూచికూడా, ఇక్కడ యాకోబు వలేనే జీవిస్తూనే ఉండగలిగారు.

**వచనము 31.** ఆకాశంలో **సూర్యుడు** ఉదయించుట వలన నూతన దినం ప్రారంభమవ్వగా, అది సమయము గడుచుటకంటే ఎక్కువ విషయాన్ని సూచించింది. యాకోబు జీవితంలో ఇది నూతన జీవితంయొక్క ఆవిర్భవం. ఆయన **పెనూయేలు**ను విడచి, **అప్పుడతడు తొడ కుంటుచు నడిచెను.** ఈ పితరుడు విరుగగొట్టబడినవాడిగా వచ్చినను, పేరుమార్చబడినవాడిగాను మరియు ఆశీర్వదించబడినవాడిగాను కూడా ఉద్భవించాడు. ఆయన కుంటడం అనేది ఆయనపై దేవుని తీర్పునకు ఆధారంగా ఉండగా, ఆయన యొక్క క్రొత్త పేరు దేవునితో ఆయన నెలకొల్పిన నూతన సహవాసానికి రుజువుగా ఉంది. తన జీవితంలో ఒక గొప్ప మలుపు దగ్గరకు ఆయన వచ్చాడు. దేవుడు తన జీవితంలో గెలుచునట్లు ఆయన అనుమతించాడు గనుక ఆయన గెలిచాడు. ఆయన యొక్క వైకల్యం ఆయనపై దేవుని ముద్రకు గురుతుగా ఉంది, మరియు ఆయన తానుగా స్వయం-సమర్థుడు కాడు అనే విషయాన్ని ఎప్పుడు ఇది జ్ఞాపకం చేస్తుంది.

**వచనము 32.** యాకోబు తన యొక్క ప్రవర్తనా క్రమము మారాలని తెలుసుకున్నాడు; కానీ తన అనుభవము కుడా తన వారసుల యొక్క ఆహార ఆచరణలో మార్పు తీసుకొచ్చింది. యాకోబు దేవునిని ఎదుర్కొనుట జ్ఞాపకార్థముగా, **ఇశ్రాయేలు కుమారులు** మాంసము తినినప్పుడు, వారు **తొడ**

**బాగమునొద్ద ఉన్న తుంటి నరమును** ["కండరము"[17] లేదా "తుంటి నరము"[18]] **తినుటకు** నిరాకరించిరి, **ఎందుకంటే** [దేవదూత] **యాకోబు యొక్క తొడ భాగములోని తుంటి నరమును తాకెను.** ఈ అలవాటు తన కాలంలో కుడా కొనసాగింది అని ప్రేరణగల రచయిత చెప్పెను **(ఈ రోజుకీ).**[19]

యాకోబు ఇంకా దేవుని యొక్క శక్తి మరియు జ్ఞానము అను మరొక జ్ఞాపికను పొందుకున్నాడు. అందువలన, అతడు యెహోవా యొక్క రక్షణ మరియు సంరక్షణమీద నూతనపరచబడిన నిశ్చయతతో, అలాగే అతనికి మరియు అతని వారసులకు ఇవ్వబడిన దైవిక వాగ్దానములను బట్టి ఈ స్థలం వదలియుండాలి. తన వెనుక ఈ అనుభవముతో, ఏశావును ఎదుర్కొనినప్పుడు యాకోబు ధైర్యము మరియు వినయమును సాధకముగా చేసుకొని ముందుకు వెళ్లుటకు సిద్ధముగా ఉండెను మరియు తన సహోదరునితో తన సంబంధమును చక్కదిద్దుకునేందుకు ఒక నిజాయితీ గల కృషి చేసెను.

## అన్వయము

### యాకోబు యొక్క మారుమనస్సు (అధ్యాయము 32)

అతడు దేవుని యొక్క బిడ్డగా అభివృద్ధి పొందుటలో ఉన్న యాకోబు యొక్క మార్పును, ఆదికాండము 32ను జాగ్రత్తగా అధ్యయనము చేయుట మనకు అందిస్తుంది. ఈ ప్రక్రియలో నాలుగు దశలున్నాయి.

*దశ 1. దేవుని ఉనికి.* దేవుని దూతల వ్యక్తిత్వంలో దేవుని యొక్క ఉనికిని గ్రహించుట యాకోబు పరివర్తనలో భాగముగా ఉన్నది (32:1, 2). ఇరవై సంవత్సరములు ముందు, తన మామ లాబాను శరణు కనుగొనేందుకు యాకోబు ఏశావు యొక్క ఉగ్రత నుండి పారిపోయెను. ఈ సారి యాకోబు తన భార్యలతో, పిల్లలతో, దాసులతో, మరియు గొర్రెల మందలతో మరియు పశువుల మందలతో లాబాను యొక్క ఉగ్రత నుండి పారిపోతున్నాడు. కనానుకు తిరిగివచ్చుట అనునది తనను చంపుతానని బెదిరించిన, తన సహోదరుని ఎదుర్కొనవలసియుండుట అను అర్థమని అతనికి తెలుసు. యాకోబు తన గత పాపములకు చెల్లించవలెనని, మరియు ఏశావు ప్రతీకారమునకు అతడు సరిగ్గా భయపడెను. ఏదేమైనా, పితరుల యొక్క సమస్యాత్మక హృదయమును దేవుడు తెలుసుకొనెను. 28:12–15లో బేతేలులో ఆయన చేసినట్టు, తన దేవదూతలను చూచుటకు దేవుడు యాకోబును అనుమతించెను. ఈ ఎదుర్కోలు అతనికి దేవుని ఉనికిలోని గొప్ప నమ్మకమును కలిగించియుండవచ్చు. ఒక కోణములో, అతడు "అయితే . . . అప్పుడు" అని దేవునితో బేరమాడుటకు ప్రయత్నించినప్పటికీ, దేవుని దూతల యొక్క దర్శనము యాకోబు మారుమనస్సుకు ప్రారంభ కొనగా గుర్తింపబడినది (28:20–22).

ఈ సారి, నిచ్చెన భూమిమీద నిలబడి దాని కొన ఆకాశమునంటి దేవదూతలు ఎక్కుచుదిగుచునుండుట అతను చూడలేదు. బదులుగా, అతడు దేవదూతల "దండును" చూచెను. "దండు" అను పదము "సైనిక దండును" తరచుగా సూచిస్తుంది (నిర్గమ. 14:24; న్యాయాధి. 7:9–11). నిజముగా, "దేవుని యొక్క దండు" (מַחֲנֵה אֱלֹהִים, *mach^aneh 'Elohim*), లేదా "దేవుని దండు" (NIV), అను వాక్యము ఇక్కడ మరియు పాతనిబంధనలో ఇంకొక సైనిక సందర్భములో, మాత్రమే కనబడుతుంది. 1 దినవృత్తాంతములు 12:22లో, ఇది "దేవుని సైన్యము"గా అనువదించబడినది. ఇది దావీదు యొక్క సైన్యమును సూచిస్తుంది, అయితే ఆదికాండము 32:2 పరలోకపు దేవుని సేనను సూచిస్తుంది.

బైబిలు సమయాలలో పితరుల మరియు ఇతర వ్యక్తుల విశ్వాసమును బలపరచుటకు దేవుని సన్నిధి యొక్క దేవదూతల ఆవిర్భావములు ప్రాముఖ్యమైనవి. మొదటి శతాబ్దములో, అబ్రాహాముకు మరియు లోతుకు చేసినట్టు (18:1–3; 19:1, 2), దూతలు "పరిచారము" చేయుటకై పంపబడిన "సేవకులైన ఆత్మలు," అని హెబ్రీయుల రచయిత పునరుద్ఘటించెను (హెబ్రీ. 1:14; 13:2). ఈ రోజు, యేసు క్రీస్తులోని దేవుని సన్నిధి యొక్క అంతిమ బయలుపాటుపై మనము ఆధారపడవలెను.

చివరి రాత్రి భోజనము యొక్క రాత్రి, యేసు యొక్క ఎడబాటు దగ్గరకు సమీపిస్తుండగా (యోహాను 14:1–3), శిష్యులు అయోమయమైపోయి మరియు వారిని కొనసాగించుటకు దేవుని సన్నిధి యొక్క అభయము కావలసినవారై ఉన్నారు. ఫిలిప్పు వారి యొక్క దృఢమైన కోరికను వ్యక్తపరచెను: "ప్రభువా, తండ్రిని మాకు కనబరచుము, మాకంతే చాలును." ఈ అభ్యర్థనకు యేసు సమాధానమిచ్చెను, ఫిలిప్పూ, నేనింతకాలము నీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? *నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు* (యోహాను 14:8, 9; వక్కాణము చేర్చబడినది). ప్రజలందరూ అతడు ఇమ్మానుయేలని, "దేవుడు మనకు తోడు" (మత్తయి 1:23) తెలుసుకొనుటకు యేసు దేవుని మీద మనుష్యుని ముఖమును పెట్టెను. తాను తిరిగిలేచిన తరువాత మరియు అతడు పరలోకమునకు ఆరోహింపబడకముందు, యేసు తన శిష్యులకు మహా ఆజ్ఞను ఇచ్చెను. ఇది సువార్త ప్రకటించి మరియు సమస్త జనులను శిష్యులనుగా చేసే బాధ్యతను కలిగియుంది, మరియు క్రింది చెప్పబడిన వాగ్దానములచేత ఇది ముగింపబడినది: "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను" (మత్తయి 28:19, 20). అందువలన, ఇది కేవలం జీవితము యొక్క సమస్యల నేపథ్యములో మనలను కొనసాగించు దేవదూతల పరిచర్య కాదు; బదులుగా, ఇది "క్రీస్తు [మనలో] ఉండి, మహిమ నిరీక్షణయై ఉన్నాడు" (కొలస్సి. 1:27). "ఆయన మనకు దయచేసిన ఆత్మమూలముగా" ఆయన మనయందు నిలిచియున్నాడని మనమెరుగుదుము (1 యోహాను 3:24; 4:13 చూడండి).

*దశ 2. యాకోబు యొక్క విఫలమైన ప్రయత్నము.* యాకోబు యొక్క

పరివర్తన అతడు ఎవరికైతే వ్యతిరేకముగా పాపము చేసెనో, ఏశావుతో సరైన సంబంధాన్ని పొందుటకు అర్ధ మనస్సు ప్రయత్నమును కలిగియుంది (32:3–8). చాలా కాలం క్రితం యాకోబు తన తండ్రికి మరియు సహోదరునికి వ్యతిరేకముగా చేసిన అబద్ధమును మరియు మోసమును దేవుడు క్షమింపగలడు, కానీ సమయము లేదా స్థలము ఆ చర్యల యొక్క పరిణామాలను తొలగించదు. దక్షిణమున కనాను వైపు అతడు ప్రయాణిస్తుండగా, అతడు చివరికి ఏశావును ఎదుర్కొనవలెనని మూలపురుషులకు తెలిసేయుండెను. తన చర్యలు ఏశావు మనస్సులో లోతుగా గుచ్చుకొని, ఇప్పటివరకు చీముపోయినట్టి గాయములను కలిగించియుండవచ్చు అని యాకోబు గ్రహించెను. ఇంటి నుండి తాను వెడలిపోయి ఎంత కాలము గతించిపోయెనో దానితో సంబంధము లేకుండా, తన మీద మరియు తన కుటుంబము మీద పగతీర్చుకొనుటకు అవకాశము కొరకు ఏశావు వేచియుండవచ్చని పితరుడు భయపడెను.

అటువంటి వైపరీత్యము తప్పించడానికి గాను, పితరుడు ఒక సందేశముతో ఏశావు నొద్దకు కొంతమంది దాసులను పంపెను. వారు అతనిని “అధిపతి”గా సంభోదించుటకు మరియు యాకోబును ఏశావు యొక్క దాసునిగా గుర్తించుటకు వెళ్లెను. ఏశావు మీద అతనిని అధిపతిగా చేసిన, ఇస్సాకు యాకోబునకు ఇచ్చిన ఆశీర్వాదమునకు ఇది తలక్రిందులుగా ఉన్నది (27:29). ఇరవై సంవత్సరములు తరువాత, యాకోబు బహుశా తన తండ్రి చనిపోయెనని భావించెను.[20] అది నిజమైతే, యాకోబు యొక్క స్థితి మరియు ప్రదేశము తెలియనందువలన స్వాస్థ్యము మొత్తము ఏశావు అప్పటికే స్వీకరించియుండవచ్చు. తన యొద్ద నుండి ఏమి తీసుకోనని ఏశావుకు భరోసా ఇచ్చుటకు, వారి యజమాని యొక్క పెద్ద సంఖ్యలో ఉన్న గొర్రెల మందలు మరియు పశువుల మందలు, అదే కాకుండా పురుష మరియు స్త్రీ దాసులను గూర్చి తెలుపమని పితరుడు తన సేవకులకు ఆదేశించెను. తన వంచన మరియు మోసము పూర్తియైనదని మరియు ఏశావు యొక్క సొత్తు మీద యాజమాన్య హక్కును ప్రయత్నించనని తన సహోదరుడు అర్థముచేసుకొనవలెనని యాకోబు కోరెను. ఈ విధముగా, యాకోబు తనను తాను తన సహోదరుని ముందు తగ్గించుకొనుటకు ప్రయత్నించెను మరియు తన “దయను” గెలుచుటకు నిరీక్షించెను (חֵן, *chen*, “దయ”).

వర్తమానికులు వారి యొక్క యజమానుని దగ్గరకు తిరిగి వచ్చినప్పుడు, ఏశావు యాకోబును మరియు అతని పరివారమును నాశనము చేయుటకు సామర్థ్యము గలిగిన నాలుగువందల మంది వ్యక్తిగత సైన్యముతో ఎదుర్కొన వచ్చుచున్నాడు (32:6) అని వారు తన యొక్క మిక్కిలి చేటైన భయమును నిర్ధారించిరి. ఈ ఇద్దరి సహోదరుల మధ్య నమ్మకము లేదు. బహుశా తన చిన్న సహోదరుడు నిజముగా మారెను అని నమ్ముటకు ఏశావు తరచూ వంచించబడియుండవచ్చు. యాకోబు క్షమాపణ కొరకు అడుగలేదు, తన మోసమైన పనుల కొరకు విచారమును వ్యక్తము చేయలేదు, లేదా అన్నకు ఏ

నష్టపరిహారములు అర్పించలేదు. యాకోబునకు మరియు అతని కుటుంబమునకు ఏది ప్రాణాంతక ఘర్షణగా మారుతుందో ఆ వైపునకు ఏశావు మరియు తన మనుష్యులు వచ్చుట కొనసాగించిరి.

బైబిలు అంతటిలో, దేవుని యొక్క పిల్లలు నేర్చుకొనవలసిన అతి కష్టమైన ఒక పాఠము ఏమిటంటే స్వంత లాభము కొరకు ఇతరులను మోసము చేయుట మరియు అబద్ధము పలుకుట దేవుడు సహింపడు (లేవీ. 19:33–37). దురాశ గలిగిన హృదయము నుండి ఇవన్నీ వచ్చును మరియు దొంగతనమునకు రూపములు (నిర్గమ. 20:15, 17; ఆమోసు 2:6; 5:11, 12). దేవునిని ఆరాధించక ముందు, ఒకని మీద తన సహోదరునికి విరోధము ఉందని జ్ఞాపకము వచ్చిన యెడల మొదట వెళ్లి తన సహోదరునితో సమాధానపడవలెను; అటు తరువాత అర్పణను ప్రభువునకు అర్పించవచ్చు అని యేసు బోధించెను (మత్తయి 5:23, 24). తన సహోదరుడు అతని స్వాస్థ్యపు అదనపు భాగమును మోసము చేసెననియు మరియు తన మరణపడక ఆశీర్వాదములు దొంగిలించెను అను రెండు విషయములు ఏశావు ఎరిగెను. నిజమైన పశ్చాత్తాపమునకు ఆధారము ఏమీ యాకోబు ఇవ్వనందున, ఏశావు "దయను" చూపుటకు ప్రేరితము కాలేదు (32:5). ఏశావుకు యాకోబు యొక్క సందేశము దూరముగా వెళ్లలేదు; అతడు బహుమతులను అర్పించెను, కానీ తాను తన సహోదరునికి చేసిన తప్పులను సరిదిద్దుకొనుటకు అను తన ఉద్దేశమును వ్యక్తము చేయలేదు. దేవుని మనుష్యుడు అగుటలోని యాకోబు యొక్క పరివర్తనకు ఇది అవసరమైన భాగము. మనమందరము చేసేలాగానే, "విశ్వాసఘాతకుల మార్గము కష్టము" అని అతడు తెలుసుకొనెను (సామెతలు 13:15; KJV). ఒక వ్యక్తి దేవునితో సరిగ్గా ఉండాలి అనుకుంటే వాడు తన సహ మనుష్యునితో సరిగ్గా ఉండుటకు ప్రయత్నించాలి.

*దశ 3. ప్రార్థన మరియు తీర్మానము.* యాకోబు దేవునితో సంభాషణ, ఏశావుతో తన సంబంధం ఎంతఖర్చైనాసరే, సరిచేయబడాలని ఒక స్థిరమైన నిశ్చయం మరియు ఎడతెగని ప్రార్థనతో కూడియున్నది (32:9-21). ఎప్పుడైతే యాకోబు తన సహోదరుని కటాక్షం పొందాలని చేసిన మొదటి ప్రయత్నం ఫలించలేదో, అతడు దేవునివైపు తిరిగెను. ఆదికాండము పుస్తక భాగము ఆధారముగా, ఇది తన పితరులు అబ్రాహాము మరియు ఇస్సాకు దేవునికి పితరుడు ప్రభువునకు చేసిన నిజమైన ప్రార్థనగా నిలిచెను. అతడు దేవుడు తనను తిరిగి కనానునకు మరియు తన బంధువుల యొద్దకు తీసుకుని వెళ్తాను అలాగే తనకు శ్రేయస్సు కలిగిస్తాను అని తనకు చేసిన వాగ్దానములను దేవునికి గుర్తు చేసెను (32:9). అతడు అభివృద్ధి చెందడానికి బదులుగా, తనకు కలిగిన అంతటిని అనగా –అతని భార్యలను, పిల్లలను, దాసులను, సంపదను అంతే కాకుండా తన ప్రాణమును సహితం, ఏశావు కోపాగ్నికి పోగొట్టుకునే పరిస్థితి. యుగాలుగా అనేక మంది విశ్వాసుల వలె, యాకోబు, దేవునిని బుద్ధిపరముగా

తెలుసుకొనెను కానీ ఎప్పుడూ తన హృదయమును మరియు జీవితమును ఆయనకు సమర్పించుకొనలేదు. ఈ ప్రమాదకరమైన పరిస్థితి నుండి తప్పించుకొనుటకు ఏ మార్గము అతనికి కనిపించలేదు. తన స్వంత పాపములకు యాకోబు "బంధింపబడెను" మరియు రక్షణకు మాత్రము సాధ్యమయ్యే మార్గమైన ప్రభువునందలి విశ్వాసమునకు (నమ్మకము) "బంధింపబడెను" (గలతీ. 3:22, 23 చూడండి).

ఏ ఇతర అవకాశము లేకుండా, యాకోబు తనను తాను దేవుని దయ మీద వేసుకొనెను. "నీవు నీ సేవకునికి చేసిన సమస్తమైన ఉపకరాములకును [חֶסֶד, *chesed*, 'స్థిరమైన ప్రేమ'] సమస్త సత్యమునకును అపాత్రుడను . . . . నా సహోదరుడైన ఏశావు చేతి నుండి దయచేసి నన్ను తప్పించుము . . . . అతనికి భయపడుచున్నాను" అని చెప్పెను (32:10, 11). తన యొక్క అబద్ధములు మరియు మోసముల చేత ఏశావు యొక్క అశీర్వాదములు స్వతంత్రించుకొనుటకు బదులుగా, ఇరవై సంవత్సరములకు ముందు ఏశావు యొక్క కోపము నుండి పారిపోయి, చేతిలో ఒక కర్ర తప్ప మరేదియు అతడు తీసుకొనలేనప్పుడు, యాకోబు దానిని గుర్తుచేసుకొనెను. ఇప్పుడు అతడు పెద్ద జంతు సముహముతో అదనముగా, భార్యలను, పిల్లలను, మరియు సేవకుల యొక్క పరివారముతో తిరిగి వస్తున్నాడు (32:5). ఏశావు మరియు తన సైన్యము నుండి దేవుని యొక్క విడుదల కొరకు అతడు ప్రార్థించెను. మరలా, దేవుడు శ్రేయస్సుతో మరియు లెక్కలేనంత సంతానముతో తనను ఆశీర్వదిస్తానన్న వాగ్దానమును మరచినట్టు, అతడు దేవునికి ఈ విషయములన్నిటి గూర్చి గుర్తుచేసెను (32:12).

పదాలు మరియు పథకములు ఉపయోగపడవు; యాకోబు తన యొక్క సొత్తును (ధనమును) భాగము చేసి మరియు ఇన్ని సంవత్సరముల తరువాత తన కోపమును తృప్తి పరచుటకు ఏశావుకు నష్టపరిహారములు చేయుటకు ప్రయత్నించియుండవచ్చు. అందుకు, యాకోబు 550 విలువైన పశువులను ఎంపిక చేసి మరియు ఏశావునకు కానుకగా వాటిని వేరొక మందగా విభజించెను. తన మంచితనముతో తన సహోదరుని మెప్పించుటకు ఒక్కొక్క సముహమునకు ఖాళి ఉంచి, వాటిని అతడు ముందుగా పంపెను. ఒక్కొక్క గొర్రెల కాపరి ఒకే విధమైన ప్రసంగమును చేయవలెను: "ఇవి నీ సేవకుడైన యాకోబువి, ఇది నా ప్రభువైన ఏశావు కొరకు పంపబడిన కానుక; అదిగో అతడు మా వెనుక వచ్చుచున్నాడు" (32:18).

ఏశావుకు లంచం ఇచ్చుటకు ప్రయత్నించినందున కొంతమంది వ్యాఖ్యానికులు యాకోబును విమర్శించిరి. పితరుడు విడుదల కొరకు దేవునికి ప్రార్థించినప్పటికీ, ఏశావు యొక్క కోపము నుండి తనను తాను రక్షించుకొనుటకు యుక్తి ప్రయోగిస్తున్నవానివలె వారు ఇంకనూ అతనిని గ్రహిస్తున్నారు. ఇది యాకోబు మీద కఠినమైన తీర్పు అయ్యుండవచ్చు, ఎందుకనగా దేవుడు తన

నుండి ఏది కోరెనో అదే కచ్చితంగా అతను చేస్తున్నాడు: నిజమైన అనుతాపమును కనపరచుట. అతడు ఏశావు ముందు తనను తాను తగ్గించుకొనెను మరియు ఒక గిన్నె పేడి చిక్కుడుగాయల కూరతో తన సహోదరుని మోసము చేసి విడిచేటట్లు చేసిన జేష్ఠత్వపు హక్కుకు అదనపు భాగముగా చెల్లించుటకు ధారాళమైన బహుమతులుగా గొర్రెల మందలను మరియు పశువుల మందలను పంపెను. తన విశ్వాసమును రద్దు చేసుకొనుట కంటే, యాకోబు యొక్క పనుల ద్వార నిజముగా దానిని కనుపరచెను (యాకోబు 2:20). ఏదేమైనా, ఏశావు తృప్తి చెందెను అనుదానికి అతనికి ఇంకను తన ప్రభువు యొద్ద నుండి నిశ్చయత అవసరమైయుండెను.

*దశ 4. పోరాటము మరియు తీర్మానము.* యాకోబు యొక్క మారుమనస్సు దేవుని దూతతో బాహ్య మరియు ఆత్మీయ పెనుగులాటతో కూడినదైయుండెను (32:22–32). యాకోబు తన పిల్లలతో పాటు, తన భార్యలను తీసుకుని యబ్బోకు రేవు దాటిపోయెను. అప్పుడు తన దాసులందరినీ పశువులతో నది ఆవలికి పంపివేసెను, మరియు తను ఒంటరిగా చీకటిలో ఉండిపోయెను. అతడు నిజముగా ఒంటరిగా లేడు ఎందుకనగా మనుష్య రూపములో దేవుని దూత వెంటనే ప్రత్యక్షమైనది మరియు మూలపురుషునితో పెనుగులాట మొదలుపెట్టెను. తెల్లవారే వరకు కొనసాగిన బాహ్య పెనుగులాట యాకోబు యొక్క ఆత్మీయ పోరాటమును పొడిగించినది.

తన యొక్క తల్లి గర్భములో, యాకోబు ఏశావుతో పెనుగులాడెను (25:22); మరియు అతడు బయటకువచ్చినప్పుడు తన చెయ్యి తన సహోదరుని మడిమెను పట్టుకొనియుండెను (25:26). తరువాత, ఏశావు యొక్క ఆకలిని యాకోబు అనుకూలముగా తీసుకొని మరియు ఒక గిన్నె చిక్కుడుకాయల కూరతో తన జేష్ఠత్వపు హక్కును కొనెను (25:27–34). చివరికి, సాంప్రదాయకముగా మొదట కుమారుని మీద కుమ్మరింపవలసిన దీవెనలు అతనిపై ఉచ్చరించుటలో గుడ్డివాడైన తన తండ్రిని అతడు మోసము చేసెను (27:1–41). తన సహోదరుని యొక్క కోపము నుండి తప్పించుకొనుటకు, అతడు హారానుకు పారిపోయెను, అక్కడ మోసము చేసె మామయైన, లాబానుతో ఉన్న వివాదముతో ఇరవై సంవత్సరములు గడిపెను. ఇప్పుడు యాకోబు భయముతో పెనుగులాడుచుండెను; ఏశావు తన కుటుంబమును నాశనము చేయునేమో మరియు తన జీవితములో చేసిన సంపాదననంతటిని తీసుకొనునేమో అని అతడు అనుకొనెను. బేతేలు దగ్గర యాకోబుతో అతడు తనతో మరియు తన కుటుంబముతో ఉండి కనానుకు క్షేమముగా తిరిగి రప్పించెదనని దేవుడు వాగ్దానము చేయలేదా? భూమిమీద సమస్త వంశములు తన సంతతి ద్వార ఆశీర్వదింపబడును అను అబ్రాహాముతో మరియు ఇస్సాకుతో చేసిన వాగ్దానము యాకోబుతో అతడు పునరుద్ధరించుకొనలేదా (28:12–15)? అవును, అతడు చేసెను!

ఎందుకు, అప్పుడు, ఈ సమయము వరకు యాకోబు యొక్క జీవితమంతా అనేక బాహ్యా పోరాటములతో వర్ణించబడినది? అతని జీవితమంతా, దేవునితో మరియు తన విశ్వాసముతో యాకోబు ఆత్మీయముగా పోరాడెను. దేవుడు అబ్రాహామును ఊరులో నుండి ఏ విధముగా పిలచెనో, మరియు అతనిని శారాని వారియొక్క వృద్ధాప్యములో ఒక కుమారుని (ఇస్సాకు) ఇచ్చి ఎలా ఆశీర్వదించెనో అను కథ అతనికి తెలుసు. తాను మరియు తన ప్రజలు ఏశావు యొక్క సంతతిని పాలించుటకు నిర్ణయింపబడిరి అని తన తల్లి యొద్ద నుండి అతడు స్పష్టముగా నేర్చుకొనెను (25:23). ఎవరికొరకైతే ఇస్సాకు వాటిని ఉద్దేశించేనో, ఆ ఏశావునకు బదులుగా మరణపడక ఆశీర్వాదములు అతడు పొందుకొనుటలో ముసలివాడైన తన భర్తను మోసము చేయుటకు మరియు తన పెద్దకుమారుని భర్తీ చేయుటకు ఈమె ప్రోత్సహించినది (27:6–17). యాకోబు తల విశ్వాసముతో (బుద్ధిపరమైన విశ్వాసము) పెరిగియుండవచ్చు, కానీ అతనికి హృదయ విశ్వాసము (నిజమైన విశ్వాసము) లేదు. అతడు నిజముగా తన హృదయమును దేవునికి సమర్పించుకొనలేదు. ఏశావు వచ్చుచున్నాడని వినేవరకు యాకోబు యొక్కప్రార్థనలను గూర్చిన ఏ ఆధారము లేనందువలన, పితరుడు ప్రార్థనాపరుడు కాదని మనము ముగింపవచ్చు. ప్రణాళిక, పథకము, మరియు కష్టపడి పనిచేయుట ద్వార తన స్వంత సమస్యలను పరిష్కరించుకొనగలనని అనుకొనుటలో తనను తాను ఎప్పుడూ తప్పుదోవ పట్టించుకొనెను.

వస్తుపరమైన కోణములో చూస్తే, బేతేలు వద్ద దేవుడు చేసిన వాగ్దానము నెరవేరినది. యాకోబు సంపన్నుడైన మనుష్యుడు. ఏదేమైనా, దేవుని యొక్క ఆశీర్వాదము ఎక్కువమంది భార్యలు, పిల్లలు, సేవకులు, గొర్రెల మందలు, మరియు పశువుల మందలను కూడుకొనియున్నది. యాకోబుకు జీవితములో కొన్ని ముఖ్యమైన సత్యములను గూర్చి పెనుగులాడుటకు ఇది సమయము.

32:24లో పరిచయము చేయబడిన వ్యతిరేకి, దేవుని రూపములో ఉన్న నరుడు, ఒకప్పుడు గొప్ప శరీర బలమును (29:10) కనుపరచిన యాకోబు ఇప్పుడు ఆత్మీయముగా బలహీనుడు. ఈ సందర్భములో రెండు పెనుగులాటలు జరుగుతున్నవి: ఒకటి బాహ్యముగా మరియు ఇంకొకటి లోపల. బాహ్యా పెనుగులాట ఇక్కడ మొదలుపెట్టినప్పుడు, మూలపురుషుని యొక్క జీవితములో ఎక్కువ లోపలి పోరాటము జరుగుతున్నది. యాకోబు ఒక తీర్మానమునకు వచ్చెను. తాను నియంత్రణలో లేడని మరియు స్వయం తృప్తి లేదని తెలుసుకొనుటకు అతడు చాలా సంవత్సరములు తీసుకొనెను.

యాకోబుకు తనలోతాను నిజాయితి కలిగియుండుట అవసరమైయున్నది. తాను బలహీన, పాపాత్ముడైన మనుష్యుడని ఒప్పుకొనుట అనునది ఎవరికైనా అతి కష్టమైన పని. “నీ పేరేమిటి?” అని యాకోబును అడుగుటలో, దేవుని దూత యొక్క ఉద్దేశము ఇదై యుండవచ్చు (32:27). ఆ విచారణ, అతడు తన పేరుకు అనుగుణంగా-కుట్ర పన్ను వానిగా మరియు మోసగానిగా, మరియు తన్ను తాను

మోసగించుకొనువానిగా-జీవించుట కొనసాగిస్తాడా అని అడుగుటకు ఒక మార్గముగా ఉంది. ప్రత్యామ్నాయము అతడు ఏమై యున్నాడో, అలా ప్రభువుకు అప్పగించుకొని, మరియు ఎవరి భావితరమైతే ప్రపంచము మొత్తానికి దీవెన అవుతుందో ఆ మనుష్యునిలా దేవునిచే పునర్నిర్మింపబడుటకు తనను తాను అనుమతించవలెను.

లేఖనములలో, క్రొత్త పేరును పొందుకొనుట అనునది క్రొత్త ప్రారంభమును మరియు క్రొత్త గమ్యమునకు ప్రాతినిధ్యము వహించును (17:4, 5, 15, 16; సంఖ్యా. 13:16; యోహాను 1:40–42). "ఇశ్రాయేలు" అనునది మూలపురుషునికి దేవుడిచ్చిన క్రొత్త పేరు. క్రొత్త పేరు యొక్క అర్థమును తెలుసుకొనుట అనునది కష్టమైనది ఎందుకనగా ప్రభువుతో "పెనుగులాడిన" యాకోబును సూచిస్తుంది, లేదా "వ్యాప్తిలో ఉన్న" దేవునిని సూచిస్తుంది. ఇది విరుద్ధముగా ఉన్నది ఎందుకనగా అతడు దేవునికి సమర్పించుకోనుటకు ఇష్టపడుతున్నప్పుడు మరియు తన జీవితములో అతనిని ఉండమని అనుమతించినప్పుడు యాకోబు మాత్రమే సాగుతున్నాడు. దూత తన యొక్క తొడ గూడు వసలి మరియు తనను అవిటివానిగా పంపివేసినప్పుడు యాకోబు శరీర యుద్ధములో ఓడిపోయెను, కానీ అతడు ఆత్మీయ విజయమును పొందుకొని మరియు విశ్వాస వీరులలో ఒకనిగా ఆయెను (హెబ్రీ. 11:21).

*ముగింపు.* యాకోబు అనుభవిస్తున్న అదే పరివర్తన ప్రక్రియే నేడు ఒక క్రియాశీల క్రైస్తవ జీవిత రహస్యం. ఉదాహరణకు, తార్సువాడైన సౌలు యేసు యొక్క పేరును అగౌరవపరిచి మరియు ఆయన అనుచరులను నాశనం చేయగలిగే వాటన్నిటినీ చేసెను; కానీ దమస్కు మార్గములో అతడు యేసుని కలుసుకున్నాడు. యాకోబు కుంటివాడైనట్టు, సౌలు మూడు రోజులు శారీరక అంధత్వంతో బాధపడ్డాడు; అయినా, ఆ అవమానకర ఓటమి ద్వారా, అతడు చివరికి విజయం సాధించాడు. యాకోబు వలె, అతడు సమర్పణ ద్వారా విజయం సాదించెను. దమస్కు పట్టణములో, అననీయ అను ఒకడు సందర్శించెను, అతడు దృష్టి పొందునట్లు చేసెను (అపొస్తలుల కార్యములు 9:12) మరియు అతనితో ఇలా చెప్పెను,

> మన పితరుల దేవుడు తన చిత్తమును తెలిసికొనుటకును, ఆ నీతిమంతుని చూచుటకును, ఆయన నోటిమాట వినుటకును నిన్ను నియమించియున్నాడు; నీవు కన్నా వాటిని గూర్చియు విన్న వాటిని గూర్చియు సకల మనుష్యులయెదుట ఆయనకు సాక్షివైయుందువు. గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగివేసుకొనుము (అపొస్తలుల కార్యములు 22:14–16).

సౌలు ఆలస్యము చేయలేదు, కానీ వెంటనే దేవుని నుండి వచ్చిన ఈ సందేశానికి విధేయత చూపెను. ఈ అనుభవము తరువాత –"క్రీస్తు యేసు యొక్క

అపొస్తలుడు" (2 కొరింథీ. 1:1)—మరియు ఒక గొప్ప సువార్త ప్రసంగీకుడాయెను. తన జీవితము పూర్తిగా మారినది ఎందుకనగా క్రొత్త మనుష్యునిగా మారుటకు క్రీస్తు యొక్క ప్రేమ చేత ఒత్తిడి చేయబడినాడు. ఇక అతని కొరకు అతడు జీనించలేదు, కానీ ఇతరుల కొరకే జీవించెను (2 కొరింథీ. 5:14, 15; ఫిలిప్పీ. 2:3–11). పౌలు వలె, ఎప్పుడైతే మనలను జయంచుటకు క్రీస్తును అనుమతించామో, అప్పుడు "అత్యధిక విజయము పొందగలము" (రోమా. 8:37). దేవుడు యేసు క్రీస్తు అను సువార్త ద్వార తనను తాను మనకు కనుపరచుకొనినప్పుడు, ప్రవర్తనలో మరియు జీవితములో రూపాంతరముతో కూడిన క్రొత్త పేరును తీసుకొనవలెనని మనకొరకు ఆయన ఉద్దేశమైయున్నది (2 కొరింథీ. 3:17, 18; ఎఫెసీ. 4:22–24). మొదటి శతాబ్దములో, "క్రైస్తవులు" అని పిలువబడినవారు క్రీస్తు వలె ఉండవలెనని ఆశించేవారు (1 పేతురు 4:14–16); మరియు ఆ సవాలు మనకు ఈ రోజుకి అదేవిధంగా మిగిలియున్నది.

---

సూచనలు

[1]ముందు మాటతో సరిపోల్చండి, "పరలోకగవిని... ఇదే" (28:17). [2]సాదారనముగా చెప్తే, మహనయీము అనేది యబ్బోకు రేవు దగ్గరనున్న (32:22), గిలాదులో గుర్తించబడినది (31:25). అది తరువాత గాదు యొక్క గిరిజనులకు నియమించబడిన ఒక భాగమైనది (యెహోషువ 13:26; 21:38). ఇశ్రాయేలీయుల సమైక్య రాజ్య సమయములో ఇక్కడ అనేక ముఖ్య సంఘటనలు జరిగాయి (2 సమూ. 2:8, 9; 17:24, 27; 18:33; 19:32; 1 రాజులు 4:14). [3]గతంలో, దేవుడు యాకోబునాకు బేతేలులో ప్రత్యక్షమైనప్పుడు, ఆయన అతనికి తోడైయుండి మరియు తన వారసత్వ దేశమునకు తిరిగి రప్పించెదనును అని హామీ ఇచ్చెను (28:15). [4]Edwin Yamauchi, "חָנָה," in *TWOT*, 1:303. [5]యోర్దాను లోయ మెసపతొమియ ఆక్రమణదారులకు వ్యతిరేకముగా చేసిన యుద్ధములో అబ్రాహాముకు 318 మంది పోరాట సైనికులు మాత్రమే కలిగి యుండెను (14:14). [6]Bruce K. Waltke ప్రకారము, బేతేలు నందు యాకోబు యొక్క ప్రతిజ్ఞ (28:20–22) "ఒక ప్రార్థనా రూపకములో లేదు" (Bruce K. Waltke, *Genesis: A Commentary* [Grand Rapids, Mich.: Zondervan Publishers, 2001], 443, n. 199). [7]అసలు, అబ్రాహాము యాకోబు యొక్క తాత, కానీ బైబిలు ప్రకారము ప్రజల యొక్క పూర్వీకుని "తండ్రి"గా పేర్కొనడమైనది (మత్తయి 3:9; లూకా 16:24; యోహాను 8:53, 56). [8]యాకోబు బహుమతిగా పంపిన జంతువుల పరిమాణం "తరువాత కాలంలో కూడా రాజులను జయించుటకు పరిహారంగా అనేక పట్టణములు చెల్లించదగిన వెల కంటే గొప్పదిగా ఉన్నది" (John H. Walton, "Genesis," in *Zondervan Illustrated Bible Backgrounds Commentary*, vol. 1, *Genesis, Exodus, Leviticus, Numbers, Deuteronomy*, ed. John H. Walton [Grand Rapids, Mich.: Zondervan, 2009], 115). [9]R. Laird Harris, "כָּפַר," in *TWOT*, 1:452. [10]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 496.

[11]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 357–58. [12]Waltke, 445. [13]32:22, 24లో: "యాకోబుతో (*ya'aqob*) యబ్బోకు నందు (*yabboq*) దేవుడు పెనుగులాడెను (*ye'abeq*) అను పద ప్రయోగమును ఎత్తి చూపెను. (Ronald Youngblood, Notes on Genesis, in *The NIV Study Bible*, ed. Kenneth Barker [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985], 56). [14]E. A. Speiser, *Genesis*, The Anchor Bible, vol. 1 (Garden City, N.Y.: Doubleday & Co., 1964), 255. Two more translation options, "El [God] will rule (or strive)" and "Let El [God] rule," are given in Victor P. Hamilton, *The Book of Genesis: Chapters 18—50*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 334. [15]Hamilton, 336. [16]Kenneth A. Mathews, *Genesis 11:27—50:26*, The New American Commentary, vol. 1B (Nashville: Broadman & Holman Publishers, 2005), 560. [17]Ibid., 561. [18]W. J. Houston, "Foods, Clean and Unclean," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 332. [19]మొదటి శతాబ్దము A.D.లో ఈ ఆచరణకు జోసెఫస్ సాక్షి (*Antiquities* 1.20.2), మరియు మిష్నాకు సంబంధించి అది అనేక నియమాలు కలిగి ఉంది (*Hullin* 7.1–6). ఈ రోజుకీ, సాంప్రదాయ యూదులు ఇప్పటికీ తోడ వెనుక భాగపు తుంటి నరమును తినుటకు నివారించెను. [20]నిజానికి, 35:27–29 ప్రకారము ఇస్సాకు కొంతకాలము వరకూ మరణించలేదు.